



సుబ్బారావు గురించి చాలా మంది చాలా రకాలుగా సర్టిఫికెట్లు ఇచ్చారు. వాటిలో మరీ ముఖ్యమైనవీ, చెప్పుకోదగినవీ ఏమిటంటే:- పెద్దమనుషులనే వారు దయచేసిన 'కుర్రాడు చాలా బుద్ధిమంతుడయ్యా' అనే సర్టిఫికెట్టు, అతనుండే వీధిలోని ఆడపిల్లల తల్లులిచ్చిన "కన్నెత్తి కన్నె పిల్లల్ని చూడ్డు" అనే గుణాత్మక సర్టిఫికెట్టు, "ఆదర్శవంతుడంటే మన సుబ్బారావేరా!" అని తోటివారి ప్రశంసా పత్రము, "గుడ్ వర్కర్" అని ఫేక్టరీ మేనేజిమెంటు యిచ్చిన మెరిట్ సర్టిఫికెట్టు వగైరా వగైరా వెరసి మొత్తం మీద సుబ్బారావు ఉత్తముడు. సందేహంలేదు.

అలాంటి క్వాలిఫికేషన్స్ ఉన్న సుబ్బారావుకు ఇంకా పెళ్లి కాలేదు. అందుకే "మా పిల్లనిస్తామంటే మా అమ్మాయినిస్తామని' పోటీపడ్డారు కొందరు గుండెలపై కుంపటి ఉన్నవారు, దండిగా దక్షిణ చూపిస్తూ. అలాంటి దారి చూపినవారిని కాదని సుబ్బారావు అనసూయను అగ్ని సాక్షిగా పెళ్లాడేసు.

అలాగ అనసూయ సుబ్బారావు శ్రీమతైన రోజు...

అందరు ఆశ్చర్య పోయారు.

కొందరు అభినందించారు.

సుబ్బారావు ఎంతయినా గొప్పవాడని అనసూయ అదృష్టవంతురాలని ఏకగ్రీవంగా ఒప్పేసుకున్నారు ఊరూవాడా.

అసలు సంగతేవిటంటే

గతంలో

అనసూయ అనాథ.

అయితేనేం? ఆమెలో అద్భుత సౌందర్యం ఇమిడి ఉంది.

అంతకన్నా వేయిరెట్లు అణకువ-సౌశీల్యం దాగి ఉంది.

ఇన్నాళ్లు అనసూయ బ్రహ్మచారి ఉద్యోగులకి క్యారియర్లు మోసే 'వత్తిబిడ్డు' మొహం!

ఇప్పుడు సుబ్బారావుకి ఆరాధ్య దేవత. అనసూయంటే ప్రాణం సుబ్బారావుకి!

సుబ్బారావంటే జీవం అనసూయకి!!
అనసూయని
విడిచి ఉండలేడు సుబ్బారావు- ఫేక్టరీ వేళలో
తప్ప
సుబ్బారావుని
తలవని క్షణం లేదు అనసూయ చెంత ఉన్న
ప్పుడు తప్ప.

పాలూ నీళ్లలా కలిసి పోయినా పల్చబడని
అనురాగం వారిది.

బ్రతుకు మధురిమ దినదినం పెంచుకున్న
కాపురం వారిది

ఏడేండ్లుగా రోజూ వసంతమే వారి జీవిత
గమనంలో.
ముచ్చటగా ముగ్గురు.
బ్బస్! ఎర్ర త్రికోణం.
పిల్లలకు కాన్వెంటు చదువులు. ఇస్త్రీనలగని
దుస్తులు.
చూస్తేనే దిష్టి తగిలే కమ్మని సంసారం!

* * *

వి. ఎస్. ఎస్. మూర్తి అనే
వెంకట సత్యనారాయణ మూర్తి కొత్తగా
వచ్చాడు సుబ్బారావు పన్జేసే ఫేక్టరీకి.
జల్సారాయుడు, షోకిల్లా, తిరుగుబోతు.
మిగతా అర్హతలు షరా మామూలే!

చుక్క పడితేగాని బుక్క పడదు.

చక్కని చుక్కంటేగాని 'చుక్క'పడదు

'కన్ను పడిందంటే'

కన్నె అందేదాకా తపన-తపస్సు!!
అలాంటి వివిస్సెస్ మూర్తికి
మన సుబ్బారావుకి 'దోస్తీ' కలిసింది.
సహజం! సుబ్బారావు స్నేహ పాత్రుడు-
అందర్నీ ఆకర్షిస్తాడు
బ్బట్!................(కానీ)

సదరు వీఎస్సెస్ మూర్తిగారే-సుబ్బారావుని
బాగా బాగా ఆకర్షించాడు.
పాజిబుల్!
ఎందుకంటే; మనిషి బలహీనతలకి బానిస
అనేది పాత చరిత్ర.
అదే చరిత్ర సుబ్బారావు విషయంలో పునరా
వృతమయ్యింది.

* * * *

"థూ!"
అన్నారు పెద్దలు అదే నోటితో!
"ఛీ"
కొట్టారు ఆడాళ్లు అదేనాల్కతో!
"నోటీస్ బోర్డుపై మేనేజిమెంట్ చీత్కారం!
అవేమీ పట్టలేదు సుబ్బారావుకి.
"ఐడోంట్ కేర్!" అతని నినాదం.
చేతిలో 'మందు సీసా' అతని చిహ్నం.
ఇక రోజులు...
కుంపట్లో నిప్పే లేదు గనక పొగరాలేదు.
నాచురల్!
పొగరాలేదు గనక ఆకలి డ్యాన్సు చేసింది.
పాజిబుల్!!

సామాను ఒకటొక్కటే దొడ్డి దారి
పట్టింది వైనాట్??
పిల్లల కాన్వెంటు చదువులాగి పోయాయి.
వాళ్ళ కడుపుల్లోకింక జారటంకూడా ఆగి
పోయింది.
మట్టి కొట్టుకున్న మస్తుల్లో జిడ్డు ముఖాలు.
ఎముకల వెనక దాక్కున్న బక్క జీవాలు.

ఐడోంట్ కేర్!

సారాసీసా వంక హీరోలా చూస్తూ అం
టాడు సుబ్బారావు.

* * *

అనసూయ మళ్లీ క్యారియర్లు మోసే పని
కుదిరింది.

కాని...
చిలిపి చూపులు
వెకిలి నవ్వులు
ఆకలి రువ్వులు
ఇజ్జత్ లో ఫరక్!
ఇచ్చే మర్యాదలో ఫరక్!!
ఏం చేద్దాం అనసూయా?
యూ ఆర్ ఏన్ ఆర్డినరి వైఫ్ ఆఫ్ ఏ డ్రంకర్. దట్సాల్!

* * *

"అజ్ జూయా! నాకు డబ్బు గావాలి"
సుబ్బారావులో మగాడి జబర్దస్తి.

"నాదగ్గరలేవండి! నిన్నట్నుంచి పిల్లలకి కూడా"... మాట పెగలలేదు కానీ ఏడుపు గొంతు పగిలింది.

"దొంగ లంజా!"

అనాదిగా మగాడు చేసేపని...?
అనసూయ ఆడది.
కొందరి మాటల్లో అబల.
అదిగాకా... అడదానికి వారసత్వమేకదా!
చూసుకుంటే కనిపించేవి
వొంటినిండా గాయాలు. అంతే!

* * *

పిల్లల సంగతి

ఆకలి - ఆకలి - ఆకలి

పదేళ్ల రాంబాబు...

ఏమవ్వాలో తేల్చుకున్నాడు, పాకెట్ మార్, యాపీ జేబుదొంగ.

ఎనిమిదేళ్ల విజయ్...

ఆకల్ని జయించలేని పసివాడు, బస్టాండులో 'సార్! ఆకలి' అంటూ.

అయిదేళ్ల అమర్...

జబ్బు అనే ఆకలి బాధతో, మంచంపై ఎముకల కుప్పలా.

"ఇడియట్ కేర్!" అంటూనే సుబ్బారావు ఖరీదైన వాటునుంచి నాటుకు దిగినందుకు కుమిలిపోయాడు!
కనీసం అదైనా దొరికినందుకు మురిసిపోయాడు.

క్యారియర్ తీసుకుంటూ...

అనసూయని కూడా 'తీసుకోబోయిన ఓ బ్రహ్మచారి గూబ పగిలింది.

ఫలితంగా అనసూయ క్యారియర్ పని మానేసింది.

అందుకు సుబ్బారావుకి చాలా కోపమొచ్చింది.

"ఏమే! ఈ పని మానేస్తే నాకు డబ్బులు?"

మౌనమే జవాబు,

ఆ రాత్రి గాయాలు బాధ పెడుతూంటే

చిన్నోడు అమర్ మూలుగుతూంటే

అనసూయ నిద్ర పోలేక పోయింది

సుబ్బారావు చేతిలో ఖాళీ సీసా ఉంది,
మందు కావాలి!?

అనసూయ వారంనుంచి పస్తుంది.
అన్నం కావాలి-?

చిన్నోడు అమర్ చచ్చేలా ఉన్నాడు,
డాక్టర్ని కావాలి-?

కాబట్టి డబ్బు కావాలి.

వీఎస్సెన్ మూర్తికి దాహంగా ఉంది.
ఆడది కావాలి?

"కమాన్ డియర్" మత్తుగా అన్నాడు వీఎస్సెన్ మూర్తి.

గాభరగా చూసింది అనసూయ, మొగుడి వైపు.

నాలుక చప్పరిస్తున్నాడు సుబ్బారావు, వాచ్ కేసి చూస్తూ.

కళ్లలో నీళ్లు తిరిగాయి అనసూయకి.

వీఎస్సెన్ మూర్తి ఆమెని మంచం పైకి

తోశాడు.

చిన్నోడు —మందు

భయం — ఆకలి

సిగ్గు — ఆకలి — ఆకలి

అభిమానం — ఆకలి ఆకలి ఆకలి

అవమానం—ఆకలి ఆకలి ఆకలి ఆకలి

ఆకలి గెలిచింది.

"ఐడోంట్ కేర్"

మూసిన తలుపుల్ని నిర్లిప్తంగా చూస్తూ అన్నాడు సుబ్బారావు.

చాలా కాలంగా తాను త్రాగని విస్కీని అమృతంలా చూస్తున్న సుబ్బారావులో 'సీసా' అంది,

"సుబ్బారావ్! డోంట్ బాదర్

శతాబ్దాలుగా ఎందరో్ని చూస్తున్నాను

అందర్లో నువ్వు ఒకడివి అంతే" అని

అవును మరి దానికి కధలన్నీ మామూలైన కధలే!

తరతరాల వ్యధలే!

---


అభిరుచిగల పాఠకులకు

అత్యుత్తమ వార పత్రిక

ప్రజాతంత్ర